www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -45 గురువారం 15 మే 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## ప్రాజెక్టుల నాణ్యత విషయంలో

# రాజీ పడొద్దు..!

### ఇంజినీర్లు ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గవద్దు: సీఎం రేవంత్ రెడ్డి

**జలసౌధలో నీటిపారుదల శాఖ ఏఈ, జేటీవోలకు నియామక పత్రాలు**

**కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, వైఫల్యాలపై కేసీఆర్‌పై సీఎం విమర్శలు**

**ఎస్ఎల్‌బీసీ సహా పలు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ**

**త్వరలో గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తామన్న ముఖ్యమంత్రి**



(హైదరాబాద్) **మే 14ప్రజావినికిడి:** తెలంగాణ రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఇంజినీర్లు ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని జలసౌధ ప్రాంగణంలో నిర్వహించిన 'కొలువుల పండుగ' కార్యక్రమంలో భాగంగా, నీటిపారుదల శాఖలో కొత్తగా ఎంపికైన అసిస్టెంట్ ఇంజినీర్లు (ఏఈ), జూనియర్ టెక్నికల్ ఆఫీసర్లకు (జేటీవో) ఆయన నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ, ప్రాజెక్టుల విషయంలో పటిష్టతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తమ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలోనే నెహ్రూ ఆంధ్రప్రదేశ్‌లో భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. మిగతా 2లో.



# నూతన సీజేఐగా జస్టిస్ గవాయ్ ప్రమాణం

### శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

**రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారోత్సవం హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ**

భారతదేశ నూతన ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ (బీఆర్ గవాయ్) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నియామకంతో దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 52వ చీఫ్ జస్టిస్ గా బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ గవాయ్ ఈ పదవిని అలంకరించిన తొలి బౌద్ధ మతస్థుడు కావడం, అలాగే షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) నుంచి ఈ స్థాయికి చేరిన రెండో వ్యక్తి కావడం విశేషం.నిబంధనల ప్రకారం, రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఒక అధికారిక కార్యక్రమంలో రాష్ట్రపతి, జస్టిస్ గవాయ్‌తో భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు.

## సింధూ జలాలపై

# కాళ్ల బేరానికి పాకిస్థాన్!

**భారత్‌కు విజ్ఞప్తి చేస్తూ లేఖ**

**సింధూ జలాల ఒప్పందంపై భారత్‌ను పునఃపరిశీలించమని కోరిన పాకిస్థాన్**

**జలాల నిలిపివేతతో తీవ్ర కరవు తప్పదని పాక్ జలవనరుల శాఖ ఆందోళన**



**మే 14ప్రజావినికిడి:** సింధూ నదీ జలాల ఒప్పందం విషయంలో ఇదివరకు దూకుడుగా వ్యవహరించిన పాకిస్థాన్ వైఖరిలో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. ఒప్పందాన్ని నిలిపివేస్తే ఎదురయ్యే తీవ్ర పరిణామాలను గ్రహించిన ఆ దేశం, ఈ అంశంపై తన నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని భారత్‌ను అభ్యర్థించింది. సింధూ జలాల విషయంలో తగ్గేది లేదని భారత్ పదేపదే తేల్చి చెప్పడంతో పాకిస్థాన్ తానే వెనక్కి తగ్గింది. ఈ మేరకు భారత ప్రభుత్వానికి లేఖ రాసింది.సింధూ నదీ జలాలను భారత్ నిలిపివేస్తే తమ దేశంలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ పాకిస్థాన్ జలవనరుల మంత్రిత్వ శాఖ, మిగతా 2లో.

# వరంగల్‌లో అందాల అతివల సందడి

**సంప్రదాయ చీరకట్టులో బతుకమ్మ ఆడిన మగువలు**

**వరంగల్‌లో చారిత్రక కట్టడాల సందర్శన**



వరంగల్,**మే 14ప్రజావినికిడి:** మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు- వరంగల్‌లో సందడి చేశారు. వివిధ దేశాలకు చెందిన సుందరాంగులు బుధవారం వరంగల్ చేరుకున్నారు. బుధవారం సాయంత్రం వరంగల్ చేరుకున్న వీరికి అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. వరంగల్ హరిత హోటల్‌లో బస చేసిన వీరు, సంప్రదాయ చీరకట్టులో హోటల్ ముందు బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో..అని పాటలుపాడుతూ బతుకమ్మ ఆడారు. మిగతా 2లో.



## నేటినుండి కాళేశ్వరం

# సరస్వతి పుష్కరాలు..

- 12 ఏళ్ల తరువాత జరుగుతున్న పుష్కరాలు
- పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- రూ.25 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- హారతి కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సిఎం రేవంత్
- సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ సన్నద్ధం
- హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులు

## జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి రెవెన్యూ సదస్సులు..

**రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**




## కాంగ్రెస్ కు బుల్డోజర్ల కంపెనీలతో

# ఒప్పందం ఉందా?

**వరంగల్‌లో కూల్చివేతలపై బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ ఆగ్రహం**



(హైదరాబాద్)**మే 14ప్రజావినికిడి:** బుల్డోజర్ కంపెనీలతో ప్రభుత్వం రహస్య ఒప్పందం చేసుకుందా? అని కెటిఆర్ ప్రశ్నించారు. పేదల ఇళ్లు, దుకాణాలను ఎందుకు కూల్చుతున్నారని, వారి జీవితాలను బుల్డోజర్ల కింద ఎందుకు నలిపేస్తున్నారని ఆయన నిలదీశారు. తెలంగాణలో ప్రతిరోజూ పేదల ఇళ్లతో పాటు వారి జీవితాలపై బుల్డోజర్లతో దాడి చేయడం ఏంటని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఏమైనా ఉందా అని నిలదీశారు.తాజాగా వరంగల్ లో కూల్చివేతలపై ఎక్స్ వేదికగా పోస్టు చేసిన కేటీఆర్ మిస్ వరల్ కంటెస్టెంట్స్ వరంగల్ లోని వెయ్యి స్తంభాల గుడి, రామప్ప ఆలయాన్ని సందర్శిస్తున్న నేపథ్యంలో మిగతాది 2లో...

# ఇళ్ల పేరిట పదేళ్లపాటు ప్రజలను మోసం చేశారు:భట్టి విక్రమార్క

(హైదరాబాద్)**మే 14ప్రజావినికిడి:**
%గత పాలకులు పదేళ్లపాటు ఇళ్ల పేరిట ప్రజలను మోసం చేశారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. ఖమ్మం జిల్లా, మధిర నియోజకవర్గం, ఎర్రుపాలెం మండల కేంద్రంలో బుధవారం 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటింటికీ ప్రభుత్వం సంక్షేమ పథకాల కింద చేసిన ఖర్చు వివరాలను లెక్కలతో సహా త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన లబ్ధి వివరాలను తయారుచేసి వివరాలు కూడా వెల్లడిస్తామని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం ఇలా ప్రతి ఇంటికీ వేలల్లో రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని ఆ వివరాలను పూర్తిగా త్వరలో బహిర్గతం చేస్తామని అన్నారు.ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే పదేళ్లు పాలించిన వారు రాష్ట్రాన్ని గాలికి వదిలేసి, 7 లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయారని మండిపడ్డారు.ఆదాయం లేకపోయినా, అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ మొదటి ఏడాదిలోనే పెద్ద సంఖ్యలో ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఐదేళ్ళలో రాష్ట్రంలో ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని అన్నారు. అటవీ



హక్కు చట్టం ద్వారా పట్టా పొందిన రైతులందరికీ ఇందిరా గిరి జలవికాసం ద్వారా ఉచితంగా బోర్లు, పంప్ సెట్లు, సోలార్ విద్యుత్, పామాయిల్, అవకాడో మొక్కలు ఉచితంగా అందజేస్తామని అన్నారు. జూన్ 2న రాజీవ్ యువ వికాసం మంజూరు పత్రాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా 34 మంది కళ్యాణలక్ష్మి పథక లబ్ధిదారులకు రూ. 34,03,944 విలువ గల చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,
వైరా ఎంఎల్ఏ మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, ట్రాన్స్‌కో ఎస్ఇ శ్రీనివాసాచారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతిబాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆర్‌డిఓ జి. నర్సింహారావు, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, పిఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఏడిఏ విజయ్ చందర్, తహశీల్దార్లు ఉషా శారద, పున్నం చందర్, ఎంపిడిఒలు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి రెవెన్యూ సదస్సులు..

## రెవెన్యూ,హౌసింగ్. సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

(హైదరాబాద్)**మే 14ప్రజావినికిడి:**
రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్ 2వ తేదీ నుంచి భూభారతి చట్టంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు రెవెన్యూ,హౌసింగ్. సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.గత పది సంవత్సరాలలో రాష్ట్రంలో పేరుకుపోయిన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఆశయంతో గత నెల 14వ తేదీన భూభారతి చట్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగిందని,అదేనెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు.ఈనెల 5వ తేదీ నుంచి 30వ తేదీ వరకు 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఆయా మండలాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని వచ్చే నెల 2వ తేదీ నుంచి అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని నిర్ణయించినట్లు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.ఈ రెవెన్యూ సదస్సులలో వచ్చే దరఖాస్తులకు నిర్దేశిత గడువు పెట్టుకొని భూ భారతి చట్టం పరిధిలోకి వచ్చే ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపిస్తామని తెలిపారు. ప్రయోగాత్మకంగా నిర్వహించిన నాలుగు మండలాల్లో ఇప్పటికే కొన్నింటిని పరిష్కరించడం జరిగిందని,ఈనెల 30 తేదీ నాటికి దాదాపు 60 శాతం భూసమస్యలను పరిష్కరిస్తామని భూభారతి చట్టానికి లోబడి పరిష్కరించవలసిన అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతూ, పరిష్కరించలేనివాటికి ఎందుకు పరిష్కరించలేకపోతున్నామనే విషయాన్ని లిఖిత పూర్వకంగా దరఖాస్తుదారులకు తెలియజేస్తామని తెలిపారు.ఎప్పటికీ పరిష్కారం కానివి ఉంటే అసలు పరిష్కార యోగ్యం లేనివి అక్రమమైనవి ఉంటే అవి పరిష్కారం కావు అని చెప్పడం జరుగుతుంది.
భూ సమస్యలకు పూర్తి స్థాయిలో పరిష్కారం చూపాలి అనేది భూ భారతి చట్టం లక్ష్యం. క్షేత్ర స్థాయిలో అధికారులు సత్వరం స్పందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.రెండవ దశలో 28 మండలాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో కూడా ఈనెల చివరినాటికి వీలైనంతవరకూ సమస్యలను పరిష్కరించాలని ఇప్పటికే కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.
సాదాబైనామాలకు సంబంధించిన అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని,కోర్టులో స్టే వెకేట్ అయిన వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తామని అయితే ఆన్ లైన్ లో ఉన్న దరఖాస్తులను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని అన్నారు.
ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి గత ఏడాదిన్నర కాలంగా రెవెన్యూ విభాగంలో చేపట్టిన సంస్కరణలు, తీసుకున్న నిర్ణయాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందని అన్నారు. భూభారతి చట్టాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని ఈ చట్టం వల్ల తమ సమస్యలు పరిష్కారమవుతున్నాయన్న సంతోషం వారిలో కనిపిస్తుందన్నారు. అలాగే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు.గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వలన మొత్తం రెవెన్యూ సేవలు ప్రజలకు దూరమయ్యాయని అన్నారు.
మొత్తం వ్యవస్థను ప్రజలకు చేరువ చేసి వారికి మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.

# నేటినుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..

కాళేశ్వరం,**మే 14ప్రజావినికిడి:**
జయశంకర్ భూపాలపల్లి కాళేశ్వరంలో నేటి నుంచి ఈ నెల 26వ తేదీ వరకు సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. 12 ఏళ్లకోసారి నిర్వహించే ఈ పుష్కరాలు ఈ ఏడాది నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పుష్కరాలకు తెలంగాణతో పాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా ఆ భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు..ప్రధానంగా ఈ కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని నమ్ముతారు. దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరాలు జరిగే ఏకైక పుణ్యక్షేత్రం కాళేశ్వరం కూడా కావడం అత్యంత విశేషం సంతరించుకున్నది. ఇక ఈ ఏడాది 2025 తెలంగాణలోని కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు మే 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు అంటే 12 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఈ పుష్కరాలు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంఘమం అయిన కాళేశ్వరం వద్ద జరుగుతుంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఈ పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు విస్తరణ అన్ని సౌకర్యాలు చేపట్టింది. ప్రధానంగా ఈ పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది.ఇక్కడ భక్తులు పుష్కర సమయంలో ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహిస్తారు. పుణ్యస్నానాలు చేసి హెూమం వంటివి నిర్వహిస్తారు. సరస్వతి నదిలో స్నానం చేయటం వల్ల పాపములు నశించిపోతాయని నేను విశ్వసిస్తారు. ఈ నేపథ్యంలో ఎక్కువ శాతం మంది భక్తులు దేశం నలుమూలల నుంచి కూడా వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా



దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరం ఇది ఒకటే కాబట్టి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. పుష్కరాల కోసం పోలీసుల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసారు..మొత్తం 3 షిఫ్టుల్లో సుమారు 3500 మంది పోలీసుల విధులు నిర్వహిస్తారుపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి మే 26 వరకు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. మే 15 ఉదయం 5 గంటల 44 నిముషాలకు సరస్వతీ పుష్కరాలను శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఘనంగా ప్రారంభిస్తారు. ఇదే రోజు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకుంటారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పుష్కరస్నానం ఆచరించిన తర్వాత కాళేశ్వరం ఆలయాన్ని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహావిష్కరణ, గోదావరి హారతి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలనియాజమాన్యం నిర్ణయించింది. ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ సహా నగరంలో పలు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. 40 మంది కలిసి పుష్కరాలకు వెళ్లాలని అనుకుంటే వారికోం ప్రత్యేక బస్సులు పంపేలా ఏర్పాట్లు చేశామన్నారు.పన్నెండేళ్లకోసారి జరిగే పవిత్రమైన పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సురక్షితంగా వారంతా పుష్కర స్నానం ఆచరించేలా టీజీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఈ నెల 14 బుధవారం నుంచి 24వరకు ప్రత్యేక బస్సులను నడపనుందిభక్తుల రద్దీకి అనుగుణంగా ఈ బస్సులు ప్రధాన పుష్కర ఘాట్లకు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించారుగ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాలైన జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ నుంచి మెట్రో డీలక్స్ బస్సులు నడుపనున్నారు. వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా.. ఒకే కాలనీలో 40 మంది ప్రయాణికులు ఉంటే ఆ కాలనీకే బస్సు పంపించే ఏర్పాట్లు చేశారు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు. ఇలాంటి ప్రత్యేక బస్సుల కోసం 9676671533, 9959226154, 9959226160 నంబర్లు సంప్రదించండి.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి 790 ప్రత్యేక %=జ% బస్సులు ఈ పుష్కరాలను వెళ్లనున్నాయి.

# ప్రాజెక్టుల నాణ్యత విషయంలో రాజీ పడొద్దు..!

(మొదటి పేజి తరువాయి)
"నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి ప్రాజెక్టుల ద్వారానే ఇప్పటికీ మనకు నీరు అందుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం 50, 60 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రాజెక్టులు ఎన్నో వరదలను తట్టుకుని నిలబడ్డాయి" అని ఆయన అన్నారు.
గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "సుమారు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లలోనే కుంగిపోయింది. ప్రపంచంలో మరెక్కడా ఇలాంటి ఘటన జరగలేదు. ఈ ప్రాజెక్టు ద్వారా అదనంగా ఒక్క వెయ్యి ఎకరాలకు కూడా నీరు అందలేదు. కనీసం మట్టి పరీక్షలు కూడా నిర్వహించకుండా ప్రాజెక్టును నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది" అని ఆరోపించారు.ఎస్ఎల్‌బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క వంటి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఉద్యోగ నియామకాల ప్రక్రియను వేగవంతం చేస్తామని, గ్రూప్-1 నియామకాలను అడ్డుకుంటున్న రాజకీయ నాయకులు ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు. త్వరలోనే అన్ని గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు.

# నూతన సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్...

(మొదటి పేజి తరువాయి)
ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, ఇతర న్యాయ ప్రముఖులు, ఉన్నతాధికారులు మరియు జస్టిస్ గవాయ్ కుటుంబ సభ్యులు హాజరైనట్లు సమాచారం. ఈ సందర్భంగా నూతన సీజేఐ బీఆర్ గవాయ్ కి ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. "భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యాను. ఆయన పదవీకాలం అత్యంత విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను" అని ప్రధాని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.ద

# సింధూ జలాలపై కాళ్ల బేరానికి పాకిస్థాన్!

(మొదటి పేజి తరువాయి)
భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు ఒక లేఖ రాసినట్లు సమాచారం. ఈ సున్నితమైన అంశంపై చర్చలు జరిపేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉందని ఆ లేఖలో పేర్కొంది. నిబంధనల ప్రకారం, ఈ లేఖను భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపినట్లు తెలుస్తోంది.
అయితే, ఈ విషయంలో భారత్ తన వైఖరిని ఇదివరకే స్పష్టం చేసింది. "రక్తం, నీరు రెండూ ఏకకాలంలో ప్రవహించలేవు" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలోనే తేల్చిచెప్పారు. పాకిస్థాన్‌తో చర్చలు జరిగితే అవి కేవలం ఉగ్రవాదం నిర్మూలన, పీవోకేకు సంబంధించిన అంశాలపైనే ఉంటాయని స్పష్టం చేశారు. సింధూ జలాల ఒప్పందం విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని భారత ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది.

# వరంగల్‌లో అందాల అతివల సందడి

(మొదటి పేజి తరువాయి)
ప్రపంచ సుందరీమణుల రాకతో వరంగల్ లో కోలాహలం మొదలైంది. హరిత హోటల్ దగ్గర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు లావణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే వారికి స్వాగతం పలికారు.అనంతరం 22 మంది సుందరీమణులు వేయిస్తంభాల గుడి, ఖిలా వరంగల్ ను సందర్శించారు. ఆ తర్వాత ములుగు జిల్లా రామప్పకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర ఎస్పీ శబరిష జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్య ప్రదర్శన ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు వారికి ఆత్మీయ స్వాగతం పలికారు. రామప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

---

# సమాచార కమిషనర్ల ప్రమాణం

## అభినందించిన సిఎం రేవంత్ రెడ్డి



(హైదరాబాద్)**మే 14ప్రజావినికిడి:**కొత్తగా నియమితులైన రాష్ట్ర సమాచార కమిషనర్లు బుధవారం ప్రమాణం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిషనర్లుగా బోరెడ్డి అయోధ్యరెడ్డి, పీవీ శ్రీనివాసరావు, మొహ్సినా పర్వీన్, దేశాల భూపాల్ ప్రమాణస్వీకారం చేసారు. వీరిని సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు.

# సిఎంను కలిసిన సందీప్ సుల్తానియా

(హైదరాబాద్)**మే 14ప్రజావినికిడి:** ఫైనాన్స్ సెక్రటరీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సందీప్ సుల్తానియా మర్యాదపూర్వకంగా కలిసారు. వివిధ హోదాల్లో పనిచేసిన సందీప్ అపార అనుభం గడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గడ్డుగా ఉన్న సందర్భంగా ఆయన ఫైనాన్స్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ ఆయనకు అభినందనలు తెలిపారు.



# కాంగ్రెస్ కు బుల్డోజర్ల కంపెనీలతో ఒప్పందం ఉందా?

(మొదటి పేజి తరువాయి)
వరంగల్ లో అధికారులు పేదల ఇళ్లను కూల్చుతున్నారు. ఈ ఘటనపై కేటీఆర్ స్పందిస్తూ అందాల పోటీల కోసం పేదల ఇళ్లను ధ్వంసం చేయడమేనా ప్రజాపాలన అంటే అని నిలదీశారు. రాజభవనాలలో విలాసవంతమైన విందులు చేసి రూ. 200 కోట్లతో పాటు కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వృథా చేసిన తర్వాత మీ క్రూరమైన బుల్డోజర్లతో పేదల జీవితాలను నలిపివేయాల్సి వచ్చిందా అని నిలదీశారు. ఇంత చేశాక మీది ప్రజాపాలన అని పిలుచుకోవడం హాస్యాస్పదంగా ఉందని, రాహుల్ గాంధీ తెలంగాణ ప్రభుత్వ అమానవీయ చర్యలపై సమాధానం చెప్పాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.

# రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో మర్యాదపూర్వకంగా భేటీ అయిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

**గవర్నర్ దత్తత తీసుకున్న గ్రామాల్లో కూడా ఇందిరమ్మ ఇండ్లు..**

**ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి అమలుపై గవర్నర్‌కు వివరించిన మంత్రి..**



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తో రెవెన్యూ,హౌసింగ్. సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం నాడు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం అమలు,ఇందిరమ్మ ఇండ్ల పథకం గురించి గవర్నర్ కు మంత్రి సవివరంగా వివరించారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఈ ఏడాది ప్రతినియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇండ్లను మంజూరు చేస్తున్నామని వివరించారు.

గవర్నర్ ఆలోచన, ముఖ్యమంత్రి సూచనల మేరకు గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 700 ఇండ్లను మంజూరు చేస్తున్నామని అలాగే ఐటిడిఎ పరిధిలో చెంచు కుటుంబాలకు పదివేల ఇండ్లను మంజూరు చేస్తున్నామని వివరించారు. మొదటిదశలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతాక్రమంలో ఇండ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు.

గవర్నర్ దత్తత తీసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పూసుకుంట గ్రామం,గోగులపూడి, ఆదిలాబాద్ జిల్లా ఝర్కి,మంగ్లీ,నాగర్ కర్నూల్ జిల్లా అప్పాపూర్, బౌరాపూర్ గ్రామాల్లో కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు.

రాష్ట్రంలో గత పదేళ్లుగా నెలకొన్న భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్న లక్ష్యంతో తీసుకువచ్చిన భూభారతి చట్టాన్ని గత నెల 17వ తేదీ నుంచి రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా

అమలు చేశామని, ఈనెల 5వ తేదీ నుంచి 28 మండలాల్లో అమలు చేస్తున్నామని వివరించారు. ఎలాంటి రుసుము లేకుండానే ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. గవర్నర్ ని కలిసిన వారిలో ఐడిసి ఛైర్మన్ మువ్వ విజయబాబు, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ విపి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# 20 మే దేశవ్యాప్త సమ్మె సందర్భంగా మున్సిపల్ కార్మికుల పని బంద్

**పెండింగ్ వేతనం వెంటనే ఇవ్వాలి.. కాంట్రాక్టు విధానం రద్దు చేయాలి..!**

**కాంట్రాక్ట్ కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలి.!! సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు..ఎం.చంద్రశేఖర్..**




**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి మున్సిపల్ వార్డు కార్యాలయం వద్ద తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో 20 మే 2025 దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని సమావేశం నిర్వహించి, వాల్ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఏం.చంద్రశేఖర్ మాట్లాడుతూ, కార్పొరేట్ పెట్టుబడిదారుల దోపిడీ తీవ్రతరం చేసే దానికి ఉపయోగపడే నాలుగు లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం అమలు చేయొద్దని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న లేబర్ చట్టాలను హక్కులను యధాతథంగా అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఫ్లోర్ లెవెల్ మినిమం వేజ్ ప్రకారం రోజుకి 178 రూపాయలు నెలకు 4576 రూపాయలు వేతనం నిర్ణయించడం దుర్మార్గం అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని చెబుతున్నప్పటికీ ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం గాలికి వదిలేసింది అన్నారు. 8 గంటల పని దినాన్ని నీరుగార్చి 12 గంటలు పని విధానాన్ని అమలు చేయాలని మరియు శాశ్వత ఉద్యోగాల స్థానంలో ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ విధానం తీసుకొచ్చి ఎలాంటి నోటీసు లేకుండా కార్మికుల యొక్క ఉద్యోగాలను తొలగించుకునే వె సులుబాటును యాజమాన్యాలకు కల్పించడం పచ్చి దుర్మార్గమన్నారు. ఈ విధంగాచేస్తే కార్మికులు తమ హక్కుల కోసం సంఘటితం కాకుండా, బానిసలుగా మార్చి కార్మికుల పోరాటాలను దెబ్బకొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. సంవత్సరాలు తరబడి కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఎన్ ఎమ్ ఆర్ ఫిక్స్ పే తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల పర్మినెంట్, పనికి భద్రత,కనీస వేతనాలు అమలవుతాయని ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న కార్మికుల ఆశలకు మోడీ ప్రభుత్వం శాశ్వతంగా సమాధి కడుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించటానికి, కార్మిక వర్గంపై పాలకవర్గాలు చేస్తున్న దాడిని ఎదుర్కోవటానికి మే 20 నాడు జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ ఉద్యోగ కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలనికోరారు. మున్సిపల్ కార్మికులకు ఆదివారాలు పండుగలు సందర్భంగా అందరికి వర్తించేలా సెలవులు ఇవ్వాలన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్,ఇందిరమ్మ ఇండ్లు,ఇండ్ల స్థలాలు కేటాయించాలన్నారు. పెరుగుతున్న పట్టణ విస్తరణకు అనుగుణంగా కొత్త సిబ్బందిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నరసింహ శ్రీను వెంకట్ కే లక్ష్మి రత్నం పెంటమ్మా, రేణుక యాదమ్మ సువర్ణ భాగ్యలక్ష్మి, మౌనిక దుర్గయ్య యాదయ్య వెంకటి మరియు తదితర కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు.

# ప్రాణాపాయ స్థితిలో కూడా కక్కుర్తి పడతారా..?

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" ఆగ్రహం.. - 108 సిబ్బంది తీరుపై ఎమ్మెల్యే అసహనం..**

**పేషెంట్లను ప్రైవేటు ఆసుపత్రిలకు తరలిస్తున్న ఆరోపణలపై వార్నింగ్..**

**ప్రమాద పరిస్థితులలో పేషెంట్లను ప్రైవేటుకు తరలిస్తే కఠిన చర్యలు..**

**షాద్ నగర్ ఏరియా 108 సిబ్బందితో ఎమ్మెల్యే విల్లపల్లి శంకర్ సమీక్ష..**

**హాజరైన డిప్యూటీ సీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేషంట్లను 108 అంబులెన్స్ లో నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటుకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అన్న సిబ్బంది వ్యవహారంపై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్ తదితర 108 సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ 108 సిబ్బంది పై వస్తున్న ఆరోపణల విషయం గురించి కీలకంగా ప్రస్తావించారు. రోడ్డు ప్రమాదాలు తదితర విషయాలలో 108 సిబ్బంది పేషెంట్లను తమకు అనుకూలంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రులకు తరలించి వారి వద్ద నుండి సొమ్ము చేసుకుంటున్నారని ఎమ్మెల్యే ఈ సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి 188 సిబ్బంది కొంతమంది పేషెంట్లను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించకుండా ప్రైవేటుకు తరలిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని దీనిని మార్చుకోవాలని వార్నింగ్ ఇచ్చారు. ఎంతో వ్యయ ప్రయాసలకు గూర్చి ప్రభుత్వం అనేక నిధులు కేటాయించి ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు నాణ్యంగా అందిస్తుంటే సంకట పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని పేషంట్లను 108 సిబ్బందికి అనుకూలంగా ఉన్న ఆర్థికంగా ప్రోత్సహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులకు వారిని తీసుకువెళ్లి అప్పజెప్పడం మంచి పద్ధతి కాదన్నారు. ఒక్కో పేషెంట్ వద్ద 4000 రూపాయలు లభిస్తున్నాయని ఇది తన దృష్టికి వచ్చిందని ఎమ్మెల్యే ఘాటుగా అల్టిమేట్ జారీ చేశారు. ఈ పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమాజంలో అందరూ కట్టుకుపోయేది ఏమీ లేదని,సాటి మనిషిని వైద్యం పేరిట దోచుకోవడం తెలివిగా దాచుకోవడం సరికాదని బోధించారు. మీరు ముమ్మాటికి తప్పు చేస్తున్నారు అలాంటి తప్పులు చేయకండి అంటూ హెచ్చరించారు. ఇలాంటివి తన దృష్టికి మళ్ళీ రాకూడదని హెచ్చరించారు. రాబందుల ప్రజలను పట్టి పీడించుకు తింటున్నారని ఓవైపు ప్రైవేటు ఆసుపత్రులు మరోవైపు 108 సిబ్బంది తీరు పట్ల ఎమ్మెల్యే తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితిలో పేషెంట్లను ఎక్కడికి తీసుకు వెళ్లాలో మీకు తెలియదా కానీ తెలిసి తప్పులు చేస్తున్నారు అలాంటి తప్పులు చేయకండి. మీకేమైనా సమస్యలు ఉంటే వైద్య ఆరోగ్యశాఖ మంత్రి లేదా ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడతానని చెప్పారు.

## పేషెంట్లను రెఫర్ చేస్తున్నారు..

ప్రతి చిన్న దానికి చీటికిమాటికి ఉస్మానియాకు వైద్యులు రెఫర్ చేస్తున్నారని మందులు బయటికి రాస్తున్నారని దీనివల్ల పేషెంట్లు అసహనంతో తమను ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లాలని గోల చేస్తున్నారని అందుకే తాము ఇలా చేయాల్సి వస్తుంది అంటూ 108 సిబ్బంది తమ మనసులోని మాటను ఎమ్మెల్యే ముందు బాహాటంగా చెప్పారు. ఇది విన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అక్కడే ఉన్న డాక్టర్ విజయలక్ష్మికి ఈ విషయం ఏమిటో చూడాలని పేదలకు వైద్యం ఇక్కడే అందేటట్లు చూడాలని సాధ్యమైనంతవరకు ఇక్కడే వైద్యం అందించాలని అనవసరంగా ఉస్మానియాకు రెఫర్ చేస్తే ప్రజలు ఇబ్బందులకు గురి అయ్యే అవకాశం ఉందని ఇలాంటి వాటికి పరిష్కార మార్గం చూడాలని అయినదానికి కాని దానికి చిన్న పనికి రెఫర్ చేయడం సరికాదని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.

# నేటి తరానికి సీనియర్ సిటిజన్స్ మార్గదర్శకులుగా ఉండాలి :బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..



**ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 132- జీడిమెట్ల డివిజన్ శ్రీవెంకటేశ్వర కాలనీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా రూపొందించిన సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లెటర్ హెడ్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరింపచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ,శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఉన్న సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులకు నా ప్రత్యేక శుభాకాంక్షలు. మరియు సీనియర్ సిటిజన్స్ నేటి తరానికి మార్గదర్శకులు గా ఉండి సమాజంలోని మంచి,చెడును యువతకు తెలియజేయాలన్నారుఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షులు సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి పి.ఎన్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు శంకరయ్య,సంయుక్త కార్యదర్శి నరసింహారెడ్డి, కోశాధికారి రామచంద్రయ్య, సలహాదారులు ఆంజనేయులు, రామచందర్, వెంకటరమణ,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసిన ఖురేషి పై వాక్యాలు సరికావు.

**సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి ఉమా మహేష్..**



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కాశ్మీర్లోని పహిల్గాం లో ఉగ్రవాదులు జరిపిన దాడులను తిప్పికొడుతూ భారత ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ కార్యక్రమానికి నాయకత్వం వహించినటువంటి సోఫియా ఖురేషిని నిన్న బిజెపి మంత్రి అయినటువంటి విజయ్ షా పాకిస్తాన్ ఉగ్రవాదుల యొక్క సోదరీ అని ప్రస్తావించడాన్ని దేశద్రోహంగా పరిగణించి వెంటనే అరెస్టు చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ప్రాణాలను లెక్కచేయకుండా ప్రభుత్వం ఆదేశించినట్టు పాకిస్థాన్ లో ఉన్నటువంటి ఉగ్రవాద శిబిరాలను ఎంతో ధైర్య సాహసాలతో ధ్వంసం చేసి ఆపరేషన్ సిందూర్ ను విజయవంతం చేసినటువంటి భారత జవాన్ సోఫియా ఖురేషిని మతం పేరుతో కించపరచడాన్ని సిపిఐ గా ఖండిస్తున్నామని, బిజెపికి చెందిన మంత్రి మరియు కొంతమంది నాయకుల వ్యాఖ్యలను బట్టి చూస్తుంటే జవానులు చేసినటువంటి త్యాగాలను పక్కనపెట్టి దానిని బిజెపి పార్టీకి కీర్తి తెచ్చిపెట్టే విధంగా మాట్లాడుతూ అందులో కూడా మతాన్ని తీసుకురావడం చూస్తుంటే వారికి ఈ దేశ సైన్యం పైన ఎంత ప్రేమ ఉన్నదో తెలియజేస్తుందని దేశ సైనికుల త్యాగాలను కించపరిచే విధంగా మాట్లాడడం సహించరానిదనిఅన్నారు. ఉగ్రవాదదాడులను, మతపరమైన వ్యాఖ్యలను,సైనికుల త్యాగాలను వాడుకొని బిజెపి చేస్తున్న రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని గతంలో పుల్వామా దాడిని,పార్లమెంటు పై దాడి చేసిన సమయంలో బిజెపి తమ ఎన్నికల్లో వాడుకున్నట్టు ఇప్పుడు కూడా వాడుకుందామని ప్రయత్నిస్తుందని కానీ దాన్ని ప్రజలు తిప్పి కొట్టారని అన్నారు. ఈ దేశ సైనికుల చేసిన పనిని మతం పేరుతో మాట్లాడినటువంటి బిజెపి మంత్రి విజయషా ను మంత్రివర్గం నుంచి తొలగించి దేశద్రోహిగా ప్రకటించి వెంటనే అరెస్టు చేయాలనిడిమాండ్ చేశారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలలో జరిగిన శుభకార్యాల వేడుకలు వివాహ వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా వివాహ వేడుకలో నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లికట్ట గ్రామంలో ఘనంగా దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ యువ నాయకుడు వై.మురళీకృష్ణ యాదవ్**

**పాల్గొన్న నాయకులు బెంది శ్రీనివాస్ రెడ్డి,ఈటె గణేష్,నరేందర్, నటరాజన్ తదితరులు**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఫరూఖ్ నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నది. గణపతి, శ్రీరామచంద్రమూర్తి, శ్రీ ఆంజనేయస్వామి, కాశీ విశ్వేశ్వర నందీశ్వర,నవగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్ విగ్రహా ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. హిందూ సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూ,తమ ఇష్ట దైవాన్ని పూజిస్తే మనశ్శాంతి కలుగుతుందని అభిప్రాయపడ్డారు. గ్రామంలో దేవత మూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాని భక్తిశ్రద్ధలతో నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బెంది శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్,మాజీ వైస్ చైర్మన్ నటరాజ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్,స్థానిక మాజీ సర్పంచ్ సాయిప్రసాద్ యాదవ్,నాయకులు వీరేశం గుప్తా,బచ్చలి నరసింహ,యాదయ్య, సంజీవయ్య,శ్రీనివాస్ రెడ్డి,మల్లేష్, రామస్వామితదితరులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీత్రినేత్ర ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** సాహెబ్ నగర్ శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి వారి జాతర మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.




బుధవారం రోజు రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపీఎస్ చైతన్యపురి పోలీస్ స్టేషన్ను సందర్శించడం జరిగింది.

*-ప్రజావినికిడి,(కొత్త పేట)*

## కోలన్ హన్మంత్ రెడ్డికి ఆహ్వానం..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని పలు శుభకార్యాలకు అదేవిధంగా కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా పాల్గొనాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని ఆహ్వానించిన నియోజకవర్గ పలు కాలనీ వాసులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## శ్రీత్రినేత్ర ఆంజనేయ స్వామిని దర్శించుకున్న మధుయాష్కి గౌడ్..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** సాహెబ్ నగర్ లోని శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవాలయ జాతరను పురస్కరించుకొని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ బుధవారం రోజు దేవాలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ ముద్దగోని లక్ష్మీ ప్రసన్న, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మకుటం సదాశివుడు,వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు కుట్ల నరసింహ యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్,నేలపాటి రామారావు,బుడ్డా సత్యనారాయణ,ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ రాజశేఖర్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్ నాయక్,నాయకులు నారాయణ,కొండోజు శ్రీనివాస్,చంద్రకాంత్ గౌడ్,కిరణ్,శివకుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం జూనియర్ కళాశాల నిర్మాణానికి 11.0 లక్షలు విరాళం అందించిన బింజుసారియా ఇస్పత్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ పట్టణంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి కొత్తూరు మండలంలోని తీగాపూర్ గ్రామంలో ఉన్న బింజుసారియా ఇస్పత్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాని వినోద్ కుమార్ జి కేడియా తన తండ్రిగారైన భన్వరీ లాల్ జి జ్ఞాపకార్థం 11.0 లక్షల రూపాయల విరాళాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అందించారు.ఈ సందర్భంగా కంపెనీ యాజమాని వినోద్ కుమార్ జి కేడియా గారు మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలలో చదివే పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలానే ఉద్దేశ్యంతో కళాశాల నిర్మించడం గొప్ప విషయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మోముల బసప్ప, హితేష్ కేడియా తదితరులు పాల్గొన్నారు.

## వీరసముద్రం, లచ్చంపేట గ్రామాలలో బీసీ సేన గ్రామ కమిటీలు

### అధ్యక్షులుగా జానంపేట యాదమ్మకు నియామక పత్రాన్ని అందజేసిన జయ



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా చౌదరిగూడా మండలం వీరసముద్రం గ్రామంలోజాతీయ బీసీ సేన మండల అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన గ్రామ కమిటీ ఎన్నికకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ పాల్గొన్నారు.బీసీసేన కమిటీ మహిళా అధ్యక్షురాలుగా జానంపేట యాదమ్మ ఉపాధ్యక్షురాలుగా పర్వతాపురం యాదమ్మ ప్రధాన కార్యదర్శిగా జె కవిత కార్యదర్శిగా టి యాదమ్మ ను కోశాధికారిగా జె మంజుల ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప నియోజకవర్గ యువజన అధ్యక్షులు పాలాది శ్రీను ఫరుక్ నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్ చెన్న బాల్రాజ్ జి.శ్రీనివాస్ మరియు గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. లచ్చంపేట్ లో మహిళా అధ్యక్షురాలు బోయ వెంకటమ్మ ఉపాధ్యక్షులు బిపాషా కార్యదర్శి కమ్మర్ పేట్ల మనీలా కోశాధికారి కావలి వీరమని ని ఎన్నుకోవడం జరిగింది కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథి జూపల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ, నాయకుల అలసత్వం వల్లనే బీసీలు వెనుకబాటుకు గురవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.

## షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ప్రభుత్వ జూనియర్ కళాశాల షాద్ నగర్ లో 1990-92 బ్యాచ్ విద్యార్థులు 35 సంవత్సరాల తరువాత మళ్ళీ కలుసుకుని ఆనాటి స్మృతుల్ని నెమరువేసుకున్నారు. కాలేజీ కొత్త భవనం నిర్మాణం జరుగుతున్న సందర్భంగా పాత బిల్డింగ్ ను మళ్ళీ చూడలేమని,తరగతి గదులన్నీ తిరిగి చూసుకున్నారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ ని కలసి ఒక్కొక్కరూ పరిచయం చేసుకున్నారు.బ్యాచ్ తరపున కాలేజీకి ఏదైనా వస్తురూపేణా వితరణ చేస్తామని ప్రిన్సిపాల్ కు తెలిపారు.ఈ సమ్మేళనంలో జివ్వ సుధాకర్, జూపల్లి చంద్రశేఖర్,ఆశీర్వాదం,హరిశ్వర్ ముకుందరెడ్డి, శ్రీనివాస్,బండ శ్రీనివాస్,జెస్ గౌడ్,రాజేందర్,బాస వరలక్ష్మి, మాధవిలత,నాగవల్లి కొట్టె ప్రసన్న,శ్రీలత అరుణ,వసుధ, స్వర్ణలత,గడ్డం మాధవి,సుజాత,బి మాధవి,రామలక్ష్మి, మంజు,జివ్వ మాధవి,ప్రభావతి జ్యోతి రేఖ హాజరీ,వనజ పాల్గొన్నారు.

# అందరూ ధర్మాన్ని పాటించాలి

### షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
### నేను అని విర్రవీగితే శూన్యమే
### ఎలికట్ట గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమం



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ధర్మాన్ని పాటించడం అంటే సమతను కాపాడటమని,ప్రకృతి సమతుల్యంగా ఉండాలనీ అది ప్రకృతి ధర్మం అని ఆ ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఒకే మాట ఒకే బాణం అని నిర్దేశించిన ఆ శ్రీరామచంద్రమూర్తి భక్తుడు ఆంజనేయస్వామి మనకు ఆదర్శమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.ఫరుక్ నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి పున ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకర్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామికి పెద్ద ఎత్తున పూజారి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్దలు సమక్షంలో ఎమ్మెల్యే శంకర్ తదితరులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ,మనం చేసే పనులు కూడా ప్రకృతి ధర్మాన్ని కాపాడేలా ఉండాలి, కానీ దాన్ని విచ్ఛిన్నం చేయకూడదనీ ఆయన అన్నారు.నేను అని విర్రవీగినవాడు ఈ సృష్టిలో లేదని అన్నారు.భక్తులు ఆలయాలు కట్టడం పెద్ద గొప్ప విషయం కాదని కానీ ధర్మాన్ని పాటించడం గొప్ప విషయం అని అన్నారు.మనలో ధర్మం నశించినప్పుడు మానవత్వం లేనప్పుడు మనలో మార్పు రానంతవరకు ప్రయోజనం ఉండదని హిద్బోధ చేశారు. శ్రీరామచంద్రమూర్తి ఒకే మాట ఒకే బాణంతో నియమనిష్టలతో రాజ్యాన్ని పరిపాలించారని ఆయనకు భక్తుడైన ఆంజనేయస్వామి ధర్మ పరిరక్షణ కోసం పాటుపడ్డారని వారే మనకు ఆదర్శమని అన్నారు.మనం చేసే ప్రతి పనిని భగవంతుడు నిషిత దృష్టితో గమనిస్తుంటాడని చూడలేదు అని ఎన్నడూ అనుకోవద్దని అన్నారు.అందుకే నిర్మలమైన మనసుతో నిర్మలంగా జీవించాలని ఇచ్చిన మాటకు కట్టుబడి దాన్ని తప్పకుండా చూడాల్సిన బాధ్యత కర్తవ్యం అందరిపై ఉందన్నారు. ఎలుకటరు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి గ్రామంలో ఆధ్యాత్మిక వైభవాన్ని తీర్చిదిద్దుతున్న కమిటీ సభ్యులకు గ్రామ పెద్దలకు ప్రజలకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## అకాల వర్షం తడిసిన ధాన్యం.

### షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో వర్షం..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ శివారులోని ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ యార్డులో కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసింది.బుధవారం సాయంత్రం కురిసిన గాలి వానలతో మార్కెట్ యార్డులో భిన్న పరిస్థితి నెలకొంది.ఈ వర్షానికి మార్కెట్ యార్డులో నిలువ ఉంచిన రైతుల ధాన్యంతో పాటు ట్రేడర్లు కొన్న ధాన్యం కూడా తడిసినట్లు బాధితులు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు వినతి పత్రం ..

### విద్యా హక్కు చట్టం ప్రకారం 25% బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచిత సీట్లు కేటాయించాలి..

### తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ పాఠశాలల సంఘం సభ్యులు... శివరాత్రి యాదగిరి.ఎస్జె సింహగౌడ్..

**ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):**
విద్యా హక్కు చట్టం అమలు గురించి తెలంగాణ రాష్ట్ర ట్రస్మా ( తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాల సంఘం ) అధ్యక్షులు శివరాత్రి యాదగిరి మరియు ఆర్థిక కార్యదర్శి ఎస్జె సింహగౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని కలసి వినతి పత్రం అందించారు.రాష్ట్రంలోని విద్యాహక్కు చట్టం కింద బలహీనవర్గాల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్ల కేటాయింపు అంశాలపై తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ పాఠశాలల సంఘం సభ్యుల విన్నపం ఏమనగా ప్రైవేట్ పాఠశాలలు విద్య హక్కు చట్టానికి వ్యతిరేకం కాదని తెలియజేస్తూ.. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతీ పాఠశాలలో 25% బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచిత విద్యకు అయ్యే ఖర్చు నేరుగా విద్యార్థులకే ఇవ్వాలని,వారికి నచ్చిన కార్పొరేట్ విద్యాసంస్థలలో వారిని చదువుకునే విధంగా వారికి అవకాశం కల్పించాలని కోరుచున్నాము.ఈ



సమావేశంలో రాష్ట్ర ట్రస్మా సంఘంతో పాటు వెంకటేశ్వర్లు సంగారెడ్డి అధ్యక్షుడు,వీరందర్ బాబు హైదరాబాద్ అధ్యక్షుడు,శివరామ కృష్ణ హైదరాబాద్ కార్యదర్శి,సోహైల్ హైదరాబాద్ కోశాధికారి, నిత్యానందం నిజామాబాద్ అధ్యక్షుడు,మైపాల్ మరియు ఆరోన్ నిజామాబాద్ కార్యదర్శులు, మధునిజామాబాద్ కోశాధికారి, శ్రీనివాస్ నిజామాబాద్ అర్బన్ కార్యదర్శి,నాగరాజు నిజామాబాద్ అర్బన్ కోశాధికారివెంకటయ్య రంగారెడ్డి జిల్లా రాష్ట్ర సలహాదారు ఎం.సుశీల్ కుమార్ అబ్దుల్ హై బాలానగర్ మండల అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ నియోజకవర్గం లోని వివిధ వివాహ మహోత్సవాలలో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..



ప్రజావినికిడి,(షాద్ నగర్):షాద్ నగర్ నియోజకవర్గం లోని వివిధ వివాహ మహోత్సవాలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య పాల్గొని,నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు వంశీ కృష్ణ,మల్చలం మురళి,హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# కాల్పుల విరమణతో మోడీ ఇమేజ్ పెరిగిందా..తగ్గిందా!

(హైదరాబాద్)**మే 14,ప్రజావినికిడి,:**
పాకిస్తాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ప్రధాని మోడీ రాజకీయ ఇమేజ్‌ను ప్రభావితం చేసిందా అన్న చర్చ దేశ ప్రజల మధ్య తీవ్రంగా సాగుతోంది. ఆపరేషన్ సిందూర్, బాలాకోట్ దాడులతో ఉగ్రవాద వ్యతిరేక యోధుడుగా ఇమేజ్‌ని సొంతం చేసుకున్న మోడీ ఇప్పుడు ఎందుకిలా చేశారు అనే ప్రశ్న అందరి మదిలో మెదులుతోంది. ఆపరేషన్ సిందూర్ తో పాకిస్తాన్ ఎంతగానో బెదిరిపోయింది. అది అనివార్యంగా చర్చలకు వచ్చేలా చేసింది. అయితే, యుద్ధ క్షేత్రంలో దాయది పై పూర్తిగా పై చేయి సాధించిన భారత్.. మరోమారు అది వికృత చేష్టలకు పాల్పడకుండా ఎలాంటి ఒప్పందాలు లేకుండానే కాల్పుల విరమణకు ఎందుకు ఒప్పుకుంది అనేది ప్రశ్న. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌ని భయపెట్టగలిగాము..కానీ అది ఎంత కాలం అనే ప్రశ్న అనివార్యంగా వస్తుంది. ఒకవైపు, కాల్పుల విరమణ.. మరోవైపు పాకిస్తాన్ ఎప్పటిలాగే ఎల్ఓసీ వద్ద తన కుక్కబుద్ధి ప్రదర్శన. అది మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చేసేందుకు అందివచ్చిన అవకాశాన్ని భారత్ ఎందుకు వదులుకుంది? ఏ ఒత్తిడులకు తలొగ్గి కాల్పుల విరమణకు ఒప్పుకుందో ప్రధాని మోడీ ప్రజలకు చెప్పాలంటూ ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి. కాల్పుల విరమణ ఒప్పందం రాజకీయ రాజీగా విమర్శలు ఎదుర్కొంటోంది. అయితే ఈ నిర్ణయం మోడీ దీర్ఘకాల వ్యూహాత్మక దృష్టిని ప్రతిబింబిస్తుందని అధికార వర్గాలు అంటున్నాయి. కానీ దీనిని అర్థం చేసుకునే స్థితిలో ఇప్పుడు భారత ప్రజలు ఉన్నారా? విమర్శకులు కూడా ఈ నిర్ణయాన్ని మోడీ స్ట్రాంగ్ మ్యాన్ ఇమేజ్‌కు ఎదురుదెబ్బగా చూస్తున్నారు. పాకిస్తాన్ బలహీనత, అంతర్జాతీయ ఒత్తిడి ఈ ఒప్పందానికి దారితీశాయనేది బహిరంగ రహస్యం. ఏదేమైనా, ఆపరేషన్ సిందూర్ తో ప్రధాని మోడీ ఇమేజ్ ఒక్కసారిగా పైకెళ్లి, ఆ తర్వాత ఆయన భక్తులు కూడా ఉస్సూరుమనే పరిస్థితి ఏర్పడిందనేది కళ్లముందు కనిపిస్తున్న నిజం. వారే కాదు, రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, మేధావులు, రక్షణ రంగ నిపుణులు, కళాకారులు, జర్నలిస్టులు ఇలా ప్రతీ ఒక్కరూ తీవ్ర నిరాశకు లోనయ్యారు. దీంతో ఆత్మరక్షణలో పడిన ప్రధాని మోడీ డ్యామేజీ కంట్రోల్‌కు దిగినట్టు కనిపిస్తోంది. సోమవారం జాతినుద్దేశించి ప్రసంగించడం, ఆ మరుసటి రోజే పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించడం ఇందులో భాగమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 'కాల్పుల విరమణ'పై ఆగ్రహంతో ఉన్న వారిని తన ప్రసంగంతో దారికి



తెచ్చుకోవాలని ప్రధాని మోడీ ఎంతో ప్రయత్నించారు. భావోద్వేగపూరిత సంభాషణలతో స్పీచ్‌ను కొనసాగించారు. అయితే, ప్రజలు, మేధావులు మోడీ నోటివెంట వినాలనుకొన్నది సెంటిమెంట్ స్పీచ్ కాదు. 'కాల్పుల విరమణ' నిర్ణయాన్ని ఎందుకు, ఏ పరిస్థితుల్లో అంగీకరించాల్సి వచ్చిందన్న దానిపైనే అందరి ఆసక్తి నెలకొంది. అయితే, తన ప్రసంగంలో ఆ విషయాన్నే మోడీ దాటవేశారు. 'ట్రంప్ వాణిజ్య బెదిరింపుల వ్యాఖ్యల'పై కూడా ఆయన స్పందించలేదు. దీంతో మోడీ వైఖరిపై అందరూ మండిపడ్డారు. ప్రసంగం నిస్తేజంగా ఓ ప్రహసనంలా సాగిందని ధ్వజమెత్తారు. జాతినుద్దేశించి మాట్లాడటం పార్లమెంట్ సమావేశాలకు ప్రత్యామ్నాయం కాదని, బాధ్యతల నుంచి ప్రధాని తప్పించుకోలేరని ప్రముఖ జర్నలిస్ట్ రాజు పార్లేకర్ వంటి వారు బహిరంగంగానే విమర్శించారు. 'ట్రంప్ వాణిజ్య వ్యాఖ్యల'పై తన ప్రసంగంలో ఒక్కమాట కూడా ప్రధాని ఎత్తలేదు. అయితే, ప్రసంగం అయ్యాక.. అమెరికాతో చర్చల్లో వాణిజ్యం ప్రస్తావనే రాలేదంటూ కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఓ మొక్కుబడి ప్రకటనను విడుదల చేశాయి. దీంతో నెటిజన్లు మరింతగా మండిపడ్డారు. మొత్తంగా తన ప్రసంగం కూడా ప్రభావం చూపలేదని గ్రహించిన ప్రధాని మోడీ మంగళవారం పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించి జవాన్లతో ముచ్చటించారు. పనిలోపనిగా సైనికుల్లో ధైర్యాన్ని నింపేలా ప్రసంగించారు. భారత ఆడపడుచుల సిందూరం తుడిచిన వారి నట్టింట్లోకి వెళ్లి మరీ నాశనం చేశామంటూ మాట్లాడారు. భారత్‌ను, ప్రజలను రక్షించుకోవడానికి ఎంత పెద్ద నిర్ణయమైనా తీసుకొంటామన్నారు. ఐతే, ఈ పర్యటన కూడా బెడిసికొట్టినట్టే కనిపిస్తోంది. జవాన్లతో మోడీ చేసిన వ్యాఖ్యలపై కూడా నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. 'పహల్గాం మహిళల సిందూరాన్ని దూరం చేసిన ఉగ్రవాదులను, వారిని ఎగదోసిన పాక్‌ను విడిచిపెట్టడమేనా మీరు చెప్తున్న ఆ పెద్ద నిర్ణయం' అంటూ నెటిజన్లు మోడీ వీడియోను ట్యాగ్ చేస్తూ ఎద్దేవా చేస్తున్నారు. యుద్ధానికి ముందు లేదా యుద్ధం జరుగుతున్నప్పుడు నాయకుడు అనే వాడు సైన్యంలో ధైర్యాన్ని నూరిపోయడం చూశాంగానీ, యుద్ధం పూర్తయ్యాక వెళ్లడమేంటని మోడీని ఉద్దేశిస్తూ వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. లైవ్ స్ట్రీమింగ్, యూట్యూబ్, ఎఫ్‌బీ, ఎక్స్ లైవ్ వీడియోల్లో మోడీ ప్రసంగాల కు వ్యూయర్‌షిప్ భారీగా తగ్గింది. మరోవైపు, 'కాల్పుల విరమణ' నిర్ణయంపై నెటిజన్లు మోడీ సర్కారుపై విమర్శలు చేయడం .. ఇంతలో 'మాదే విజయమ'ని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించటం జరిగిపోయాయి. పాక్ సైనికులు మిఠాయిలు పంచుకొంటూ సంబురాలు చేసుకొన్న వీడియోలు వైరల్‌గా మారాయి. దీంతో మోడీ ప్రభుత్వంపై విమర్శల తీవ్రత మరింత పెరిగింది. ఇంటా బయటా ముప్పేట దాడి పెరుగుతుండటం, ఇంతలోనే 'కాల్పుల విరమణ' నిర్ణయాన్ని పక్కనబెట్టి సరిహద్దుల్లో పాక్ మళ్లీ డ్రోన్ల దాడులతో కవ్వింపులకు పాల్పడుతుండటంతో ఎన్డీయే ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అయ్యింది. డ్యామేజీ కంట్రోల్ చేసుకోకుంటే పరిస్థితి చేజారే ప్రమాదమున్నదని గ్రహించిన ప్రధాని మోడీ జాతినుద్దేశించి ప్రసంగించారు. అయితే, అంతకు ముందే లైన్‌లోని వచ్చిన ట్రంప్.. వాణిజ్యం ఆపేస్తానని బెదిరించడంతోనే భారత్-పాక్ కాల్పుల విరమణకు ఒప్పుకొన్నాయని బాంబు పేల్చారు. దీంతో మోడీ సర్కారు తీవ్ర ఇరకాటంలో పడింది. మొత్తంగా 'కాల్పుల విరమణ' ప్రకటన, దాని తదనంతర పరిణామాలపై ప్రధాని మోడీ ఆత్మరక్షణలో పడి ఇమేజ్ మేకోవర్ కోసం ప్రయత్నిస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆ ప్రయత్నాలు కూడా విఫలమవుతున్నాయని చెప్తున్నారు. రాబోవు రోజులలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో వేచి చూడాలి.

........................




## మహోనీయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం..

**ప్రజావినికిడి,(మన్నెగూడ):**
మన్నెగూడ ఎక్స్ రోడ్ లో నూతనంగా మహోనీయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఈ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లోఅత్యదునిక పరికరాలతో చికిత్స ప్రజలకు అందుబాటు ఉంటుందని అన్నారు.హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్స్ మాట్లాడుతూ,మావద్ద అత్యధిక పరికరాలతోన్యూరోలాగి ఆర్థో జాయింట్ పైన్స్అన్ని ప్రత్యేక శ్రద్ధతో డాక్టర్లు చికిత్సలుచేస్తారు.అని హాస్పిటల్స్ నిర్వాహకులు అన్నారు.ఈ కార్యక్రమంలోడాక్టర్ బి.భాస్కర్ ఎం డి.డాక్టర్ సువర్ణ,ఎండి, అడ్మినిస్ట్రేషన్ ప్రవీణ్, అకౌంటెంట్ వాసు,రవి సాగర్ మార్కెటింగ్ మేనేజర్ రమేష్, మార్కెటింగ్ మేనేజర్ వెంకట్,నవీన్,ప్రకాష్, మార్కెటింగ్ మేనేజర్హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మరోఐదురోజులు వానలు

(హైదరాబాద్)**మే 14,ప్రజావినికిడి,:**
తెలంగాణలో ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వర్షాల నేపథ్యంలో రాగల మూడురోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా ఉండే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వడగండ్ల వానలు పడే అవకాశం ఉందని తెలిపింది. నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో ఈదురుగాలులతో వానలు పడుతాయని చెప్పింది.ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. బుధవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది. మంచిర్యాల, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. 16న నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కొనసాగుతాయని హెచ్చరించింది. అలాగే, శని, ఆదివారాల్లోనూ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

## యూపీఎస్సీ ఛైర్మన్‌గా అజయ్ కుమార్

న్యూఢిల్లీ, **మే 14,ప్రజావినికిడి,:**
యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్‌గా రక్షణ శాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్‌ను కేంద్రం నియమించింది. ఏప్రిల్ 29న ప్రీతి సుదన్ పదవీకాలం ముగిసిన తర్వాత యూపీఎస్సీ ఛైర్మన్ పోస్టు ఖాళీగానే ఉంది. దీంతో తాజాగా అజయ్ కుమార్‌ను యూపీఎస్సీ ఛైర్మన్‌గా నియమిస్తూ కేంద్ర సిబ్బంది మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన నియామకాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.1985 నాటి ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అజయ్ కుమార్‌ది కేరళ క్యాడర్. 2019 ఆగస్టు 23 నుంచి 2022 అక్టోబర్ 31 వరకు రక్షణశాఖ కార్యదర్శిగా పనిచేశారు. ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్‌తో పాటు ఇతర పరీక్షలను యూపీఎస్సీ నిర్వహించే విషయం తెలిసిందే. యూపీఎస్సీకి ఓ ఛైర్మన్, 10 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం కమిషన్‌లో ఇద్దరు సభ్యుల పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇక, యూపీఎస్సీ ఛైర్మన్‌ను ఆరేళ్ల కోసం అపాయింట్ చేస్తారు. లేదా ఆ వ్యక్తి వయసు 65 ఏళ్లు దాటకుండా ఉండాలి.

## పిల్లర్ నీటి గుంతలో మునిగి ఇద్దరు పిల్లలు మృతి

(హైదరాబాద్)**మే 14,ప్రజావినికిడి,:**
ఉప్పల్ హెచ్ఎండిఏ లేఅవుట్ (భగాయత్) ఆత్మగౌరవ భవనం నిర్మాణం కోసం తవ్విన పిల్లర్ గుంత ఇద్దరు పిల్లలను బలి తీసుకుంది. ఈతకు వెళ్లిన ఇద్దరు అన్నా తమ్ముళ్లు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందారు. ఈ విషాద సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ఉప్పల్ కురుమ నగర్ ప్రాంతంలో నివసిస్తున్న జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ గాంధీనగర్ ప్రాంతానికి చెందిన పుట్టపోగుల వెంకటేష్- సుజాత భార్యాభర్తలు. వీరికి ముగ్గురు పిల్లలు మణికంఠ (14), అర్జున్ (8), ఒక కుమార్తె లోకేశ్వరి (10) ఉన్నారు. ఎక్కడ పని ఉంటే అక్కడికి పిల్లలతో కలిసి అక్కడికి వెళ్లి పనిచేస్తూ జీవనం గడుపుతున్నారు. ప్రస్తుతం వీరు ఉప్పల్ మూసీ సమీపంలో బ్రిడ్జి నిర్మాణంలో ఓ కాంట్రాక్టర్ వద్ద కూలి పని చేస్తున్నారు. మంగళవారం తల్లిదండ్రులు వెంకటేష్ సుజాత పనికి వెళ్లగా ఇంట్లో ఉన్న అన్నా తమ్ముళ్లు మణికంఠ, అర్జున్ సాయంత్రం షాప్‌కు వెళ్తున్నామని సోదరి లోకేశ్వరికి చెప్పి బయటకు వెళ్లారు. కొద్ది దూరంలోనే జైన్ కమ్యూనిటీకి చెందిన ఆత్మగౌరవ భవన నిర్మాణం పిల్లర్ నీటి గుంతల వద్ద ఆగారుశుభ్రంగా ఉన్న నీటిని చూసి బట్టలు విప్పి ఈతకు ఉపక్రమించారు. ప్రమాదవశాత్తు నీటిలో గల్లంతయ్యారు. సాయంత్రం పని నుండి ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు పిల్లలు కనిపించకపోవడంతో ఆందోళన చెందుతూ పరిసర ప్రాంతాలలో వెతికారు. జాడ తెలియకపోవడంతో ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు. స్పందించిన పోలీసులు అదృశ్యం కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా పెట్రోలింగ్ వాహనంలో వెతికినా ప్రయోజనం లేకపోయింది. బుధవారం ఉదయం తల్లిదండ్రులు తిరిగి పిల్లల కోసం వెతుకుతుండగా అర్జున్ మృతదేహం నీటిలో లభ్యమైంది. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మరో బాలుడు మృతదేహం కోసం ఎల్బీనగర్ ఫైర్ స్టేషన్ అధికారి పి. శ్రీధర్ పర్యవేక్షణలో రెస్క్యూలో ఫైర్ ఎస్డిఆర్ఎఫ్, పోలీస్, డిఆర్ఎఫ్ బృందాలు విస్తృతంగా గాలించగా మణికంఠ మృతదేహం లభ్యమైంది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఉప్పల్ పోలీసులు తెలిపారు.



## వైకల్యం శరీరానికి మాత్రమే మనస్సుకు కాదు

**- దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయాలి - రెట్రో ఫి టెడ్ మోటార్ వాహనాలు పంపిణీ**

**- తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క**






**ములుగు/మే 14,ప్రజావినికిడి,:**
వైకల్యం శరీరానికి మాత్రమే తప్ప మనస్సుకు కాదని బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే సహాయ ఉపకరణాల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా సంక్షేమ అధికారిణి కే. శిరీష అధ్యక్షతన మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన 6 దివ్యాంగులకు బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లను అందించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ వైకల్యం శరీరానికి మాత్రమేనని మనస్సుకు కాదని, దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే ఈ ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులు సకలాంగులకు ఏమాత్రం తీసిపోరని వారు ఇంకా విభిన్న సామర్థ్యాలను కలిగి ఉంటారని కొనియాడారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో, సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. దివ్యాంగులకు ఉపాధి కల్పించడంలో భాగంగా వారికి ఉద్యోగ అవకాశాల కొరకు ఏ ఆఫీసుల చుట్టూ తిరగకుండా నేరుగా వారికోసమే ప్రత్యేకంగా ప్రభుత్వం రూపొందించిన వెబ్ సైట్ లో వివరాలు నమోదు చేసుకుంటే వారి అర్హతలకు తగిన ఉద్యోగం లభించేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో మన ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమ కోసం వారి సాధికారతే లక్ష్యంగా వినూత్న కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందని అన్నారు. దివ్యాంగుల చేతికి ఊతకర్రలా మన ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, దివ్యాంగులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకంలో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని, జిల్లాలోని దివ్యాంగులకు ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్రామిశ్రా మాట్లాడుతూ దివ్యాంగులకు మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఈ సహాయ ఉపకరణాలను ఉచితంగా అందించడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. దివ్యాంగులు, ఈ సహాయ ఉపకరణాలను సక్రమంగా వినియోగించుకొని తమ వైకల్యాన్ని అధిగమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మహేందర్, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో మాజీ సీఎం కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహం!

(హైదరాబాద్)**మే 14,ప్రజావినికిడి,:**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దివంగత కొణిజేటి రోశయ్య స్మారకార్థం ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) నిర్ణయించింది. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకుంది.
హైదరాబాద్ నగరంలోని లక్డీకపూల్ మెట్రో స్టేషన్ సమీపంలో ఉన్న కూడలిలో ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠాపించనున్నారు. తొమ్మిది అడుగుల ఎత్తు ఉండే ఈ కాంస్య విగ్రహం ఏర్పాటుకు సంబంధించి జీహెచ్ఎంసీ అధికారులు ఇప్పటికే టెండర్ నోటిఫికేషన్‌ను జారీ చేశారు. అర్హులైన కాంట్రాక్టర్ల



నుంచి బిడ్‌లను ఆహ్వానిస్తున్నారు.జూలై 4వ తేదీన కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా ఈ విగ్రహాన్ని ఆవిష్కరించాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. ఈ దిశగా ఏర్పాట్లు ముమ్మరం చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి.
కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘకాలం పాటు ఆర్థిక మంత్రిగా, ముఖ్యమంత్రిగా, ఆ తర్వాత తమిళనాడు గవర్నర్‌గా కూడా విశేష సేవలు అందించారు. ఆయన రాజకీయ అనుభవం, పరిపాలనా దక్షత తెలుగు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# కేన్స్ 2025లో ఊర్వశి రౌతేలా క్యాట్‌వాక్

78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ మంగళవారం అంగరంగ వైభవంగా మొదలైంది. ప్రతీసారి లాగే, ఈసారి కూడా బాలీవుడ్ బ్యూటీ, డాకు మహారాజ్ ఫేమ్ ఊర్వశి రౌతేలా రెడ్ కార్పెట్‌పై తనదైన స్టైల్‌లో మెరిసింది. బోల్డ్ ఫ్యాషన్ ఛాయిస్‌లతో ఎప్పుడూ వార్తల్లో నిలిచే ఈ ముద్దుగుమ్మ, ఈసారి రంగురంగుల డ్రెస్సులో, మిలమిల మెరిసే చిలుక ఆకారంలో ఉన్న క్లచ్‌తో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. కొందరు ఆమె లుక్‌కి ఫిదా అయితే, మరికొందరు మాత్రం సోషల్ మీడియాలో సరదాగా ట్రోల్స్ వేస్తూ రచ్చ చేశారు. దీంతో మిక్స్‌డ్ రెస్పాన్సెస్ వచ్చాయి. ఊర్వశి రంగురంగుల ఫిష్‌టైల్ గౌనులో దర్శనమిచ్చింది. ఈ స్ట్రాప్‌లెస్ డ్రెస్సులో రెడ్, బ్లూ, యెల్లో కలర్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీనికి తోడు పొడవాటి ట్రైల్ (పొడవాటి తోక లాంటిది) ఈ ముద్దుగుమ్మ లుక్‌కి మరింత డ్రామాటిక్ టచ్ ఇచ్చింది. ఈ డ్రెస్సుకి తగ్గట్టుగా మ్యాచింగ్ కిరీటం, పెద్ద చెవిపోగులు, బోల్డ్ ఐ మేకప్‌తో అదరగొట్టింది. ఈ మొత్తం గెటప్, కేన్స్‌లో ఈ ఐటమ్ బాంబ్ “ఔట్ -ఆఫ్-ది-బాక్స్” స్టైల్‌ని కళ్లకు కట్టింది.

కానీ, అందరి కళ్లూ ఆమె చేతిలో ఉన్న స్పెషల్ యాక్సెసరీ మీదే పడ్డాయి. అదే చిలుక ఆకారంలో క్రిస్టల్స్‌తో పొదిగిన క్లచ్‌ఈ క్లచ్‌ను ప్రముఖ లగ్జరీ డిజైనర్ జుడిత్ లీబర్ తయారుచేశారు. దీని ఖరీదు సుమారు 5,495 డాలర్లు (అంటే మన కరెన్సీలో దాదాపు రూ.4,68,000). చిలుక ఆకారంలో, మొత్తం క్రిస్టల్స్‌తో తళతళలాడుతున్న ఈ బ్యాగ్ క్షణాల్లో అందరి దృష్టినీ లాగేసింది. ఊర్వశి కూడా ఫొటోగ్రాఫర్లకు పోజులిస్తూ ఆ విచిత్రమైన క్లచ్‌కి ముద్దు పెడుతూ రెడ్ కార్పెట్ మీద మరింత హడావిడి చేసింది. ప్రముఖ ఫ్యాషన్ వాచ్‌డాగ్ ‘డైట్ సబ్యా’ ఈ లగ్జరీ యాక్సెసరీ గురించి పోస్ట్ చేసి, దాని ధరను బయటపెట్టడంతో సోషల్ మీడియాలో ఇది హాట్ టాపిక్‌గా మారింది. ఊర్వశి తన కేన్స్ ఎంట్రీ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన వెంటనే, కామెంట్ల వర్షం కురిసింది. ఆ వీడియోలో ఆమె లగ్జరీ కారు దిగి, తన ప్యారట్ క్లచ్‌ను గర్వంగా పట్టుకుని రెడ్ కార్పెట్ వైపు నడుస్తూ కనిపించింది. ఫ్యాన్స్ ఈ భామ బోల్డ్ లుక్‌ని మెచ్చుకుంటే, నెటిజన్లు మాత్రం సెటైర్లతో ఒక ఆట ఆడుకున్నారు. “తెల్లవారుజామున 3 గంటలకు పోస్ట్ చేసిన మొదటి భారతీయ నటి” అని ఒకరు, “విదేశంలో కారు దిగిన మొదటి భారతీయ మహిళ” అని మరొకరు చమత్కరించారు. ఐశ్వర్య రాయ్ బచ్చన్ 2018 కేన్స్ లుక్‌తో కూడా కొందరు పోల్చారు. ఈ వాల్తేరు వీరయ్య నటి గతంలో చాలాసార్లు కేన్స్ ఫెస్టివల్‌కి హాజరైంది. ప్రతీసారి ఆమె వేసుకునే డ్రెస్సులు, ఎంచుకునే ఫ్యాషన్ చర్చనీయాంశంగా మారుతాయి. పొగడ్తలు వచ్చినా, ట్రోల్స్ వచ్చినా... ఈ స్కందా నటి మాత్రం ట్రెండింగ్‌లో ఉండటం ఖాయం.








# ఓటీటీలోకి హిట్ 3..

యువ హీరో నాని లీడ్ రోల్‌లో నటించిన తాజా చిత్రం హిట్-3: ది థర్డ్ కేస్ థియేటర్లలో ఘన విజయం సాధించడంతో ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ రిలీజ్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. హిట్ సిరీస్‌లో మూడో భాగంగా విడుదలైన ఈ సినిమాకు శైలేష్ కొలను దర్శకత్వం వహించారు ప్రస్తుతం చాలా థియేటర్లలో ఈ సినిమాకు హౌస్‌ఫుల్ కలెక్షన్లు వస్తుండటంతో చిత్ర బృందం ఇటీవలే సక్సెస్ మీట్ నిర్వహించింది.ఇక ఈ సినిమా ఓటీటీలో ఎప్పుడెప్పుడు వస్తుందా అని సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం మేరకు, నెట్‌ఫ్లిక్స్ హిట్-3 డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను దక్కించుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం నెట్‌ఫ్లిక్స్ చిత్ర బృందానికి రూ. 50 కోట్లకు పైగా చెల్లించినట్లు సమాచారం. థియేటర్లలో విడుదలైన 5 వారాల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్ చేయాలన్న డీల్ కుదిరిందని టాక్. అంటే జూన్ మొదటి లేదా రెండో వారంలో హిట్-3 నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి వచ్చే అవకాశముంది.శ్రీనిధి శెట్టి ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించగా, సూర్య శ్రీనివాస్, రావు రమేష్, సముద్ర ఖని, కోమలి ప్రసాద్, నెపోలియన్, రవీంద్ర విజయ్, ప్రతీక్ బబ్బర్, టిస్కా చోప్రా కీలక పాత్రల్లో నటించారు. అదేవిధంగా, కొంతమంది స్టార్ హీరోలు క్యామియో రోల్స్ లో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సంగీతాన్ని మిక్కీ జే. మేయర్ అందించారు. త్వరలోనే హిట్-3 ఓటీటీ రిలీజ్‌కు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడనుంది.

# లండన్‌లో రామ్‌చరణ్‌ను కలిసిన ప్రఖ్యాత బాక్సర్ జూలియన్ ఫ్రాన్సిస్




ప్రముఖ నటుడు రామ్ చరణ్‌ను లండన్‌లో ప్రముఖ బాక్సర్ జూలియన్ ఫ్రాన్సిస్ కలిశారు. ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న రామ్ చరణ్ మైనపు విగ్రహాన్ని అక్కడి ప్రఖ్యాత మేడమ్ టూస్సాడ్స్‌లో ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి రామ్‌చరణ్ కుటుంబ సమేతంగా లండన్‌కు వెళ్లారు. ఈ క్రమంలో బ్రిటిష్ హెవీ వెయిట్ ఛాంపియన్‌గా ఐదుసార్లు, కామన్వెల్త్ ఛాంపియన్‌గా నాలుగుసార్లు గెలిచిన బాక్సర్ జూలియస్ ఫ్రాన్సిస్ మంగళవారం రామ్ చరణ్‌ను కలిశారు. ఈ సందర్భంగా బాక్సింగ్ బెల్ట్‌ను తన భుజంపై వేయమని రామ్ చరణ్‌ను జూలియస్ కోరారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.కాగా, మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో రామ్ చరణ్ మైనపు విగ్రహాన్ని స్వయంగా చరణ్ చేతుల మీదుగా ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో చరణ్ సతీమణి ఉపాసన, కుమార్తె క్లీంకార, తల్లిదండ్రులు చిరంజీవి, సురేఖ పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# వివాదంలో చిక్కుకున్న ‘డీడీ నెక్స్ట్ లెవల్’ చిత్రం




ప్రముఖ తమిళ నటుడు సంతానం ప్రధాన పాత్రలో నటించిన హారర్ కామెడీ చిత్రం ‘డీడీ నెక్స్ట్ లెవెల్’ వివాదంలో చిక్కుకుంది. ఈ చిత్రానికి సంబంధించి ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ చిత్రం మే 16న థియేటర్లలో విడుదల కావాల్సి ఉంది.

అయితే, ఈ చిత్రంలోని కిస్సా 47 పాట హిందువుల ఆస్తిక భావాలకు, తిరుమల శ్రీవారిని అవమానించేలా ఉందని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై సేలంకు చెందిన బీజేపీ లీగల్ టీమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కిస్సా 47 పాటలో వాడిన ‘గోవింద గోవింద’ అనే పదాలు తిరుపతి ఏడుకొండలలో భక్తులు ఆరాధించే పవిత్ర స్వామికి సంబంధించినవని, పాటలో ఈ పదాలు ఉపయోగించడం హిందూ సంప్రదాయాన్ని దూషించే విధంగా ఉందని, భక్తి గీతాలలో ఉపయోగించే పవిత్రమైన పదాలకు అవమానకరమని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ వివాదంపై తాజాగా నటుడు సంతానం స్పందించారు. తాము ఏ ఒక్కరి మనోభావాలను దెబ్బతీసే విధంగా సినిమా తీయలేదని ఆయన అన్నారు. అలా ఉంటే తమకు సెన్సార్ నుంచి క్లియరెన్స్ వచ్చి ఉండేది కాదన్నారు. సెన్సార్ బోర్డు నుంచి అన్ని విధాలుగా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది కనుక తాము సినిమాను ఎప్పుడెప్పుడు విడుదల చేద్దామా అని ఎదురు చూస్తున్నామని తెలిపారు. సెన్సార్ బోర్డు నిబంధనలకు అనుగుణంగానే సినిమాను రూపొందించామని, ఏ ఒక్కరి విషయంలోనూ తప్పుగా వ్యవహరించలేదని స్పష్టం చేశారు. తాము రోడ్డున పోయే ప్రతి ఒక్కరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని ఆరోపణలు చేసే వారిని ఉద్దేశించి ఘాటుగా బదులిచ్చారు.

# ‘బద్మాషులు’ నుండి ‘లోకం మారిందా’ సాంగ్ ను విడుదల చేసిన హీరో ‘నవీన్ చంద్ర’..

జూన్ 6న థియేటర్స్ లో గ్రాండ్ రిలీజ్..!!




**ప్రజావినికిడి,(హైదరాబాద్):**

మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ లీడ్ రోల్స్ లో శంకర్ చేగూరి దర్శకత్వంలో రూపొందున్న హిలేరియస్ ఎంటర్టైనర్ ‘బద్మాషులు’తార స్టోరీ టెల్లర్స్ బ్యానర్ పై బి. బాలకృష్ణ, సి.రామ శంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఈ సినిమా ఫస్ట్ లుక్ మరియు టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది.తాజాగా ఈ సినిమా నుండి లోకం మారిందా సాంగ్ ను హీరో నవీన్ చంద్ర విడుదల చేశారు.ఈ సందర్భంగా నవీన్ చంద్ర మాట్లాడుతూ,బద్మాషులు టీజర్ హిలెరియస్ గా ఉంది, లోకం మారిందా సాంగ్ కూడా చాలా క్యాచీగా ఉంది,తేజ కూనూరు సంగీతం అందించారు. దివ్య మాలిక పాడిన ఈ సాంగ్ కు మంచి రెస్పాన్స్ వస్తుందని అనుకుంటున్నాను, జూన్ 6న విడుదల కాబోతున్న బద్మాషులు మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు.మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి,మురళీధర్ గౌడ్ పాత్రలు విశేషంగా,రూరల్ రూటెడ్ కథ,కథనం, కామెడీ చాలా ఆర్గానిక్ గా ఈ చిత్రాల్లో ఉండబోతున్నాయి, డైరెక్టర్ శంకర్ చేగూరి టేకింగ్ చాలా రిఫ్రెషింగ్ గా అన్ని వర్గాల ఆడియన్స్ కు కనెక్ట్ అయ్యే విధంగా ఉండబోతోంది.జూన్ 6న ఈ చిత్రాన్ని దీపా ఆర్ట్స్ థియేటర్స్ లో విడుదల చెయ్యబోతోంది.ఇది మన ఊరి కథ అనే విధంగా ఈ చిత్రంలో పాత్రలు చాలా సహజంగా ఉంటాయి,డైరెక్టర్ శంకర్ చేగూరి వంద శాతం జనాలను రెండు గంటలు నవ్వించాలి అనే ఉద్దేశ్యంతో బద్మాషులు చిత్రాన్ని తెరకెక్కించారు.



# ‘కింగ్‌డమ్’ విడుదల వాయిదా..




తిన్ననూరి డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న తాజా యాక్షన్ థ్రిల్లర్ చిత్రం ‘కింగ్‌డమ్’. తాజాగా ఈ మూవీ విడుదల తేదీపై మేకర్స్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. మే 30వ తారీఖున విడుదల కావాల్సిన ఈ సినిమా జులైకు వాయిదా పడింది. ఈమేరకు ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఒక ప్రకటన విడుదల చేసింది. మే 30వ తేదీ నుంచి జులై 4కు ‘కింగ్‌డమ్’ను వాయిదా వేసిన విషయాన్ని ఈ రోజు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. “మా ‘కింగ్‌డమ్’ను మే 30వ తేదీకే తీసుకు రావాలని ఎంతో ప్రయత్నించాం. కానీ, ఇటీవల దేశంలో ఊహించని ఘటనలు జరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రచారం చేయడం, ఈవెంట్స్ నిర్వహించడం సరికాదని వాయిదా వేశాం. జులై 4న చిత్రాన్ని విడుదల చేస్తాం” అని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పేర్కొంది. థియేటర్లలోకి ‘కింగ్‌డమ్’ ఆలస్యంగా వచ్చినా అభిమానులతో పాటు ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటుందని తెలిపింది. ఇక, ఇప్పటికే విడుదలైన ఈ మూవీ స్పెషల్ వీడియోకు మంచి స్పందన వచ్చిన విషయం తెలిసిందే. దాంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. విజయ్ సరసన హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తుండగా.. యువ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ బాణీలు అందిస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613